పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# ల్యాండ్ బ్యాంక్ వివరాలు అందజేయాలి..జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి.

ప్రభాకర్ వార్త ఏలూరు :



జిల్లాలో ల్యాండ్ బ్యాంక్, అసైన్డ్ ల్యాండ్ కు సంబంధించి సమగ్ర వివరాలు సమర్పించాలని తహాశీల్దార్లను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశించారు. శనివారం సాయంత్రం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి అర్డీవోలు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహాశీల్దార్లు తదితరులతో వివిధ జాతీయ రహదారుల ప్రాజెక్ట్ లు, చింతలపూడి లిఫ్టు ఇరిగేషన్, వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి భూసేకరణ తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ భూసేకరణ పనులను సంబంధిత ఆర్డీఓలు ఎప్పటికప్పుడు సంబంధిత తహాశీల్దార్లతో సమీక్షించి వేగవంతం అయ్యేలా చూడాలని ఆదేశించారు. రహదారుల నిర్మాణం, పరిశ్రమల ఏర్పాటు, తదితర ప్రాధాన్యత అంశాలకు సంబందించిన భూసేకరణ పనులు వేగవంతం అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. భూసేకరణ కు సంబంధించి కోర్టులలో ఉన్న కేసులు సత్వరమే పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. కైకలూరు డంపింగ్ యార్డు, నూజివీడు, జంగారెడ్డిగూడెం ఎస్ టిపిలకు సంబందించి భూసేకరణపై కలెక్టర్ సమీక్షించారు. సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, ఆర్డివోలు, తహాశీల్దార్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

# నరసాపురం లేస్ కు అంతర్జాతీయ గుర్తింపు

## - దేశ వ్యాప్తంగా జిఐకు ఎంపిక చేసిన ఎనిమిది ఉత్పత్తులలో నరసాపురం లేసు ఒకటి

## - ఢిల్లీలో భౌగోళిక సూచి సర్టిఫికెట్ ను అందుకోనున్న జిల్లా కలెక్టర్ నాగరాణి



ప్రభాతవార్త....నరసాపురం రూరల్ :

నరసాపురం లేస్ కు భౌగోళిక సూచిక (జిఐ) ఎంపికతో అంతర్జాతీయ గుర్తింపు సాధించినట్లు పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ప్రత్యేక ఉత్పత్తుల ప్రోత్సాహం, మార్కెట్ లింకేజి, బ్రాండింగ్ ప్రమోషన్ లక్ష్యంగా దేశ రాజధాని ఢిల్లీలో కేంద్ర జౌళి శాఖ ఆధ్వర్యంలో నవంబర్ 25న ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. భారతీయ టెక్స్‌టైల్ పరిశ్రమలో ముఖ్య భాగంగా, చేతితో నేసిన, చేతితో తయారు చేసిన వస్త్రాలు దేశంలో భౌగోళిక సూచిక నమోదిత ఉత్పత్తుల పట్టికలో అగ్రగామిగా ఉన్నాయన్నారు. దేశవ్యాప్తంగా ప్రస్తుతం ఎంపిక చేసిన 8 జౌళి చేతి ఉత్పత్తుల్లో పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం లేసు కూడా జిఐ గుర్తింపు లభించిందని, జిఐ ట్యాగ్ చేయబడిన ఉత్పత్తులతో వేలాది మంది నేత కార్మికులు, కళాకారులకు ప్రోత్సాహం ఇవ్వగలుగుతామని నాగరాణి వివరించారు. స్థిరమైన మార్కెట్ అనుసంధానాన్ని అందించడానికి, చేనేత ఎగుమతి ప్రమోషన్ కౌన్సిల్ సహకారంతో జౌళి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం నవంబర్ 25న న్యూఢిల్లీలోని హోటల్ ఒబెరాయ్‌లో ఒక రోజు అంతర్జాతీయ వర్క్‌షాప్‌ని నిర్వహిస్తోందన్నారు. ఈ వర్క్‌షాప్‌తో పాటు దేశంలోని జిఐ ట్యాగ్ చేయబడిన హ్యాండ్లూమ్స్, హస్తకళా ఉత్పత్తుల ప్రదర్శన కూడా ఉంటుందన్నారు. జి.ఐ, పోస్ట్ జిఐ ఇనిషియేటివ్‌లపై చర్చించడం, ఈ ప్రత్యేకమైన ఉత్పత్తుల అభివృద్ధికి రోడ్ మ్యాప్‌ను సిద్ధం చేయడం వర్క్‌షాప్ యొక్క ప్రధాన లక్ష్యం అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సీనియర్ అధికారులు, ఎగుమతిదారులు, వాటి సంస్థలు, నమోదిత యజమానులు, జిఐ యొక్క అధీకృత వినియోగదారులు, ఈపీసీల ప్రతినిధులు, పౌర సమాజ సంస్థలు, పరిశోధనా సంస్థలు ఈ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా 70 కంటే ఎక్కువ జిఐ ట్యాగ్ చేయబడిన ఉత్పత్తులు ప్రదర్శించబడతాయని, "నరసపూర్ క్రొచెట్ లేస్ ప్రొడక్ట్స్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్" కు కేంద్ర జౌళి శాఖ నుండి జిఐ సర్టిఫికేట్‌ను అందుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అంతర్జాతీయ గుర్తింపుతో పాటు, రాష్ట్రంలో జిఐ గుర్తింపు పొందిన ఉత్పత్తుల్లో ఒకటిగా నిలవడానికి కారణమైన తయారీదారులకు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ప్రత్యేక అభినందనలు తెలిపారు.





# రూ. 182.06 కోట్ల విలువైన 79,900 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు..

## రైస్ మిల్లర్స్ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి వెల్లడి..

ప్రభాతవార్త. ఏలూరు :



రైస్ మిల్లులకు వచ్చిన ధాన్యం వివరాలు సిఎంఆర్ బియ్యం వివరాలను సంబంధిత రిజిస్టర్ లో నమోదు చేసి ఉన్నతాధికారుల తనిఖీల సమయంలో తప్పనిసరిగా చూపించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి మిల్లర్లను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో శనివారం ఖరీఫ్ 2024-25 పంట కాలమునకు ధాన్యం సేకరణ తరువాత సిఎంఆర్ బియ్యం పంపిణీ తీసుకోవలసిన ముందస్తు చర్యలపై రైస్ మిల్లర్లు, పౌర సరఫరాల అధికారులతో ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డి మాట్లాడూతూ ఎఫ్ ఆర్ కె అకౌంటును వివరాలను రిజిస్టర్ లో నమోదుచేసి వుంచాలన్నారు. రైస్ మిల్లర్లందరు వారికి వచ్చిన ధాన్యము వివరములను మరియు సిఎంఆర్ బియ్యం వివరములను రిజిష్టరులలో నమోదు చేయించి సీజన్ ముగిసిన తరువాత పౌర సరఫరాల సంస్థ ఏలురు కార్యాలయములో రికన్సేలేషన్ చేయించుకోవాలన్నారు. జిల్లాలో ఇంతవరకు రూ. 182.06 కోట్ల విలువైన 79,900 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 10 వేల 628 మంది రైతుల నుండి కొనుగోలు చేశామన్నారు. ధాన్యం కొనుగోలు తర్వాత,



కస్టమ్ మిల్లింగ్ ద్వారా కొనుగోలు చేయబడిన ధాన్యమును బియ్యంగా మార్పు చేసి కస్టమ్ మిల్లింగ్ తర్వాత సిఎంఆర్ బియ్యం నిల్వ కోసం బఫర్ గోడౌన్‌కు డెలివరీ చేయాలన్నారు. ఈ వియములో కస్టమ్ మిల్లింగ్ కోసం జిల్లాలో 99 సార్టెక్స్ రైస్ మిల్లులు ఉన్నాయన్నారు. రైతులు వారు పండించిన ధాన్యము నిర్ధారిత నాణ్యతా ప్రమాణాలకు లోబడి ఉన్నచో రైస్ మిల్లర్లు నిర్ధారిత అంచనా సమయం లోపు ధాన్యంను దిగుమతి చేసుకోనుటకు అవసరమైన తగు హమాలిలను మరియు ఇతర అవసరమైన అన్ని ఏర్పట్లు ఉండేలా చూచుకోవాలన్నారు. రైతు సేవా కేంద్రముల వద్ద ధాన్యము కొనుగోలునకు అవసరమైన గోనే సంచులు ముందుగానే రైతు సేవా కేంద్రం ఉంచాలన్నారు.

# న్యాయమూర్తుల క్వార్టర్స్ నిర్మాణం, మరమ్మత్తులు వేగంగా జరగాలి :కలెక్టర్ నాగరాణి

భీమవరం నవంబర్ 23 ప్రభాతవార్త

:భీమవరం కోర్టు కాంప్లెక్స్, న్యాయమూర్తుల క్వార్టర్స్ నిర్మాణం, మరమ్మత్తు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్ వశిష్ట కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, మూడవ అడిషనల్ జిల్లా మరియు సెషన్స్ న్యాయమూర్తి యం.ఏ.సోమ శేఖరు సంయుక్తంగా జిల్లా కోర్టు భవన నిర్మాణం, న్యాయమూర్తుల నివాస క్వార్టర్స్ మరమ్మత్తులపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ భీమవరంలో రూ. 85.60 కోట్ల అంచనా వ్యయంతో నిర్మాణంలో ఉన్న కోర్టు కాంప్లెక్స్, భీమవరం, తణుకు పట్టణాల్లోని



న్యాయమూర్తుల నివాస క్వార్టర్స్ మరమత్తులు, తణుకు అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి నివాస క్వార్టర్స్, తదితర పనులను త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు.

# ఘనంగా ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అద్దేపల్లి జయంతి ఉత్సవం

## వందవ రక్తదాన శిబిరం - ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

**ప్రభాతవార్త. పాలకొల్లు :** పాలకొల్లు చరిత్రలో స్వాతంత్ర సమరయోధులు, విద్యాదాత, నిస్వార్థ ప్రజా సేవకులు అద్దేపల్లి సత్యనారాయణమూర్తి దాతృత్వ సేవలు స్ఫూర్తిదాయకమని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. శనివారం పూలపల్లి గౌతమి జూనియర్ కళాశాల ప్రాంగణంలో ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంవత్సరం పాటు ప్రతినెల నిర్వహించే కార్యక్రమంలో భాగంగా అద్దేపల్లి జయంతి ఉత్సవ వేడుకల సభలో ఆయన మాట్లాడారు. ముందుగా అద్దేపల్లి చిత్రపటానికి ఎన్డీఏ కూటమి నాయకులతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కేక్ కోసి అందరికి పంచారు. సేవా కార్యక్రమంలో భాగంగా వందోవ రక్తదాన శిబిరంను జనసేన నాయకులు బోనం చిన్నబాబు ప్రారంభించారు .పలువురు యువకులు రక్త దానం చేశారు. వీరిని మంత్రి రామానాయుడు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు అల్లూరి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు, నేడు అద్దేపల్లి 125 వ జయంతి వేడుకలు సంవత్సరం పాటు ప్రతి నెల నిర్వహిస్తున్నామన్నారు.. అద్దేపల్లి దాతృత్వం గురించి మాట్లాడుతూ విద్యా వ్యాప్తికి సొంత ఆస్తిని ధార పోసిన మహోన్నత వ్యక్తని కొనియాడారు. పాలకొల్లులో ఆనాడు ఇంటర్,డిగ్రీ కళాశాలల ఏర్పాటుకు రైస్ మిల్లును సైతం అమ్మి అవసరమైన స్థలం సమకూర్చిన విద్య దాతగా అభివర్ణించారు. స్వాతంత్ర ఉద్యమ సమయంలో మున్సిపల్ చైర్మన్ గా అద్దేపల్లి క్విట్ ఇండియా ఉద్యమానికి మద్దతుగా మున్సిపల్ తీర్మానం చేసినందున ఆయన కౌన్సిల్ ను బ్రిటిష్ పాలకులు రద్దు చేసినా ఎదురు నిలబడిన పోరాటయోధుడని మంత్రి అభివర్ణించారు. ఆనాటి స్వాతంత్ర ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లో కలిగించేందుకు పాలకొల్లు పర్యటనకు వచ్చిన గాంధీజీ వంటి ఎందరో నాయకులకు బాసటగా నిలిచారన్నారు. పాలకొల్లు మొదటి శాసన సభ్యునిగా ప్రజా సేవకు అంకితమయ్యారన్నారు. అటువంటి బహుముఖ ప్రజ్ఞాశాలి అద్దేపల్లి గురించి భావితరాలకు తెలియజేయాలనే ఉద్దేశంతోనే ఆయన జయంతి ఉత్సవాలను ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంవత్సరం పాటు జరుపుతున్నామని తెలిపారు . రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం మంచి విద్యా విధానం ద్వారా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు పెద్దపీట వేస్తున్నామన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో విద్యా వ్యవస్థను పూర్తిగా భ్రష్టు పట్టించారని , ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేకుండా పోయాయి అన్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య వర్గానికి చెందిన ప్రముఖులతో పాటు కళాశాల కరస్పాండెంట్ దుర్గాప్రసాద్, ప్రిన్సిపల్ శివకుమార్ లను మంత్రి రామానాయుడు సత్కరించారు. సాంస్కృతిక కార్యక్రమంలో అలరించిన బాలికలను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, బోనం చినబాబు, ఉన్నమట్ల కభర్ధి, పెచ్చేట్టి బాబు గండేటి వెంకటేశ్వరరావు, కర్నేన



రోజారమణి, నిట్టల శైలజ, జక్కంపూడి కుమార్ , కొల్లు కొండ ప్రసాద్, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, కోడి విజయభాస్కర్, పెచ్చెట్టి పెద్దిరాజు, ,రేపాక ప్రవీణ్ భాను, అద్దేపల్లి మనవడు మోహన్ ,గాది సుబ్బారావు , దీప్తి అప్పారావు, పీతల శ్రీనివాస్, కదలి గోపి, జానీ, మేడిశెట్టి కేశవ, చినిమిల్లి గణపతి, ఇంటి శ్రీరాములు, పొట్నూరి శ్రీనివాస్, ఉన్నమట్ల ప్రేమ్ కుమార్,, తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర సహాయ మంత్రి వర్మ కు ప్రభుత్వ విప్ నాయకర్ పరామర్శ

ప్రభాతవార్త నరసాపురం :

నర్సాపురం పార్లమెంట్ సభ్యులు, కేంద్ర ఉక్కు మరియు పరిశ్రమల శాఖ సహాయ మంత్రి, భూపతిరాజు శ్రీనివాసవర్మ తండ్రి, భూపతిరాజు సూర్యనారాయణ రాజు అకాల మరణానికి చింతిస్తూ, శనివారం భీమవరం లోని ఆయన నివాసంలో కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాసవర్మ ను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్, నర్సాపురం శాసన సభ్యులు బొమ్మిడి నాయకర్. ఈ సందర్భంగా నాయకర్ మాట్లాడుతూ, సూర్యనారాయణ రాజు మృతి తీరని లోటని, శ్రీనివాస్ వర్మకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని నాయకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ నాయకులు వలవల నాని, నిప్పులేటి



తారకరామారావు, గుబ్బల మార్రాజు, గంటా కృష్ణ, ఇంటి మురళి, ఒడుగు ఏసుబాబు, మైల వసంతరావు, బెల్లపుకొండ నాయుడు, కైల సతీష్, యర్రంశెట్టి మధు, గన్నాబత్తుల ప్రసాద్, వట్టిప్రోలు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ కనకరాజు సూరికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నాయకర్

ప్రభాతవార్త నరసాపురం :

రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన, జనసేనపార్టీ రాష్ట్ర నాయకులు కనకరాజు సూర్యనారాయణ రాజు (సూరి )ని, భీమవరంలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి, శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర ప్రభుత్వ విప్, నర్సాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ . ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ నాయకులు వలవల నాని, నిప్పులేటి తారక రామారావు, గుబ్బల మార్రాజు, ఒడుగు ఏసుబాబు, కైల సతీష్, మైల వసంతరావు, గంటా కృష్ణ,యర్రంశెట్టి మధు, ఇంటి మురళి, వట్టిప్రోలు సతీష్, గన్నాబత్తుల ప్రసాద్, పొన్నమండ ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.



# సచివాలయ హెల్త్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి

## - ఉండి వైద్యాదికారి సాయి చంద్ర

ఉండి, డిశంబరు 23, ప్రభాతవార్త:

మండలకేంద్రమైన ఉండి మూడవ సచివాలయం పరిధిలో హెల్త్ క్యాంపులో భాగంగా ఎఫ్ పి సి.యుఐపి ఉండి సబ్ స్టేషన్ నందు డాక్టర్ సునంద ఆధ్వర్యంలో రోగులకు ఎఫ్ పి సి. కొంతమంది అనారోగ్యంతో ఉన్నవారికి షుగర్ బీపీ పరీక్షలు చేసి వారికి నెలకు సరిపడగా మందులు ఇవ్వడం జరిగింది అనంతరం డాక్టర్ సునంద మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా సచివాలయం హెల్త్ క్యాంపులను ఉపయోగించుకోవాలని ముఖ్యంగా వయోవృద్ధులకు ఎంతగానో ఉపయోగకరంగా ఈ హెల్త్ సెంటర్లు ఉన్నాయని నెలలో నిర్దేశించిన తేదీలలో హెల్త్ సెంటర్లకు క్యాంపుకు వస్తున్నామని ప్రతి ఒక్కరు కూడా సేవలను ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు పీ.హెచ్.ఎన్.ఎస్ ఎఫ్సికుమరి మాట్లాడుతూ రోగులకు డాక్టర్ మరిగైన వైద్యం అందించి దీర్ఘకాలిక వ్యాధులకు నెలకి సరిపడా మందు బిల్లలు అందించడం జరుగుతుందని ప్రతి ఒక్కరు ఈ సేవలను ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు అలాగే సచివాలయం 3 ఏ ఎన్ ఎం విజయలక్ష్మి మాట్లాడుతూ ఐదు సంవత్సరాల వయసుగల పిల్లలకు పదిమందికి ఇంజక్షన్ చేయడం జరిగిందని మిగిలిన వారు ఎవరైనా ఉంటే మరల క్యాంపులో చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు ఈ ఎఫ్ పీ సి ప్రోగ్రాంను ఉపయోగించుకోవాలని అన్నారు నెలలో మొదటి గురువారం మూడవ మంగళవారం నాలుగవ శనివారం ప్రతి నెలకి మూడుసార్లు ఉండి 3 సచివాలయం నికి రావడం జరుగుతుందని ఈ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు జ్వరాలు ఉన్న అనారోగ్య సమస్యలు ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి చూపించుకోవాలని అన్నారు న్యూస్ ప్రతినిధి డాక్టర్ సాయి చంద్రన్న ఫోన్లో సీజనల్ వ్యాధుల నిర్ధారణ గురించి వివరణ




అడగ్గా ఉండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు సుమారు 64 రకాల రక్త పరీక్షలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో డాక్టర్ సునంద పి. హెచ్.ఎన్.ఎస్ ఎఫ్సీబా ఏ ఎన్ ఎం విజయలక్ష్మి.ఎం పి హెచ్ జి వెంకటేశ్వర్లు . ఎం ఎల్ హెచ్ పి పి స్పందన. ఆశ వర్కర్లు 104 సిబ్బంది పాల్గొన్నారు

# మహిళా సమాఖ్య అద్యక్షురాలిగా కర్రి జయలక్ష్మి

ఉండి, నవంబరు 23, ప్రభాతవార్త:

మహిళా సమాఖ్య ఉండి మండల అద్యక్షురాలిగా కర్రి జయలక్ష్మి నియమితులైనారు. ఈ సందర్భంగా ఆమె తొలుత స్దానిక శాసనసభ్యులు కనుమూరి రఘురామ కృష్ణంరాజు ను కలిసి ధన్యవాదములు తెలిపారు. అనంతరం జయలక్ష్మి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి తగిన గుర్తింపు లబిస్తుందని చెప్పారు. తనతో పాటు తన భర్త అయిన కర్రి శ్రీనివాస్ సైతం దశాబ్దాల కాలంగా తెలుగుదేశం పార్టీ కష్టపడి పనిచేస్తున్నామని చెప్పారు. 2024లో త్రిబుల్ ఆర్ గెలుపుకోసం విశేషంగా పనిచేసామని చెప్పారు. దీంతో తనకు మండలాధ్యక్షురాలు పదవిని కేటాయించారని చెప్పారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి, ఆమె భర్త శ్రీనివాస్ కలిసి శాసనసభ ఉపసబాపతిగా నియమితులైన రఘురామకృష్ణంరాజు కు బొకే అందించి దన్యవాదము చెప్పారు.



# మండవల్లి మండలంలో దారుణం - తల్లి, కుమారుడి దారుణ హత్య

## - జంట హత్యలతో ఉలిక్కిపడిన గన్నవరం గ్రామం

మండవల్లి,నవంబర్ 23 (ప్రభాతవార్త):

మండవల్లి మండలం గన్నవరం గ్రామంలో దారుణం చోటుచేసుకుంది.తల్లి, కుమారుదుని గుర్తు తెలియని దుండగులు కిరాతకంగా హత్య చేసి పరారయ్యారు.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మృతులు మండవల్లి మండలంలోని గన్నవరానికి చెందిన రొయ్యూరు భ్రమరాంబ(60) సురేష్(21) లు శనివారం వేకువజామున తమ నివాసం వద్ద విగతజీవులుగా పడి ఉండడాన్ని గుర్తించిన స్థానికులు స్థానిక పోలీసులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న ఎస్ ఐ రామచంద్రరావు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు.ఏలూరు డీ ఎస్ పి శ్రావణ్ కుమార్,సి ఐ రవికుమార్ లు క్లూస్ టీమ్ సహాయం తో పరిశీలన అనంతరం వారు మాట్లాడుతూ గురువారం అర్ధరాత్రి మెడపై కత్తితో కోసి దుండగులు అతి కిరాతకంగా హత్య చేసినట్లు గుర్తించామన్నారు.మృతుల కుటుంబ నేపథ్యం లో ఆస్తి తగాదాలే హత్యకు కారణమని అనుమానిస్తున్నట్లు డిఎస్పి శ్రావణ్ కుమార్ తెలిపారు.పంచనామా అనంతరం మృతదేహాలను కైకలూరు ప్రభుత్వ ఆసుపత్రికి



తరలించారు.జంట హత్యలతో గన్నవరం గ్రామం ఒక్కసారిగా ఉలిక్కిపడింది.పోలీస్ లు,పోలీస్ జాగిలాలు ఊరంతా కలయతిరిగి క్లూస్ సేకరించడం తో బయంతో వణుకుతున్నారు.



# వార్డుల్లో కమిషనర్ పర్యటన - ఆదర్శనగర్ లో పర్యవేక్షణ



ప్రభాతవార్త నరసాపురం :

స్థానిక 25.వార్డు లో ఆదర్స్ నగర్ లో పారిశుధ్య పనులను పరిశీలించిన నరసాపురం మున్సిపల్ కమిషనర్ ఎం . అంజయ్య పారిశుధ్య పనులలో నిర్లక్ష్యం వదు అన్నారు ఆదర్స నగర్‌లో పారిశు



ధ్య తనిఖీలు నిర్వహించగా పారిశుద్ధ్యం పనిలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో 13.వార్డు కౌన్సిలర్ తోట అరుణ సానిటరి ఇంస్పెక్టర్ వేంద్ర ప్రసాద్.సానిటరి మేస్త్రి కిషోర్. సచివాలయ సిబంది పాల్గొన్నారు అనంతరం పారిశుధ్ధ్య కార్మికుల హాజరు పట్టికను పరిశీలించారు

# తణుకు – అత్తిలి రహదారి పనులు ప్రారంభం

అత్తిలి – నవంబర్ 23 ( ప్రభాత వార్త ):ప్రజలకు మేలు చేసే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని అత్తిలి మండల టిడిపి అధ్యక్షుడు ఆనాల ఆదినారాయణ రావు అన్నారు. గత ప్రభుత్వం గోతులు పడ్డ రోడ్లను పట్టించుకోకుండా ప్రజలను ఇబ్బందులపాలు చేసిందని ఆయన అన్నారు. చిరకాలంగా అపరిష్కృతంగా ఉన్న అత్తిలి నుండి తణుకు వెళ్లే రహదారి పనులు ప్రారంభించడం తణుకు శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ పనితీరుకు నిదర్శనమని అన్నారు .ప్రజలు ఇబ్బందుల్ని అధికారులు దృష్టికి, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి రాధాకృష్ణ రోడ్డు పనులు మొదలుపెట్టించడం జరిగిందని అన్నారు. సౌకర్యవంతంగా రోడ్లు నిర్మించడం జరుగుతుందని ప్రజల కష్టాలు తీరినట్లేనని వెల్లడించారు. రోడ్డు పనులు జరుగుతున్న తీరును టిడిపి నాయకులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అత్తిలి మండల టిడిపి అధ్యక్షుడు అనాల ఆదినారాయణరావు, పట్టణ టిడిపి అధ్యక్షుడు



పూతినిడి శ్రీనివాసు,తెలుగు యువత నాయకుడు కొరిపల్లి హరి , అత్తిలి మండలం మైనార్టీ సెల్ నాయకులు షేక్ మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

## కైకలూరు నియోజకవర్గ గౌడ కార్తీక వనసమారాధనను విజయవంతం చేయాలి


మండవల్లి, నవంబరు 23 (ప్రభాతవార్త): ఈ నెల 25న సోమవారం మండవల్లి మండలం భైరవపట్నం గ్రామం శోభనాద్రిపురం అగ్రహారం శివాలయం నందు నిర్వహించనున్న కైకలూరు నియోజకవర్గ గౌడ సంక్షేమ సంఘ 20వ కార్తీక వన సమారాధనను విజయవంతం చేయాలని రాష్ట్ర గౌడ సంఘ నాయకులు పోసిన చెంచు రామారావు, బొర్రా చలమయ్యలు పిలుపునిచ్చారు. శనివారం భైరవపట్నం గ్రామంలో సమారాధన ఏర్పాట్లపై జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వన సమారాధన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీ, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ, మంత్రి అనగాని సత్యప్రసాద్, పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్, గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తిలు పాల్గొంటారని తెలిపారు. అనంతరం నూతనంగా పదవులు పొందిన ముఖ్య అతిథులకు సత్కారం చేయనున్నట్లు పేర్కొన్నారు. కావున



కైకలూరు నియోజకవర్గంలోని గౌడ సోదురులందరూ కుటుంబ సమేతంగా విచ్చేసి వన సమారాధన మహోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో గౌడ సంఘ నేతలు పరస ఏడుకొండలు, మన సమారాధన కమిటీ చైర్మన్ పడమట గణేష్ బాబు, కట్టా నాగబాబు, మేకా విజయ్, కట్ట జగన్ లు పాల్గొన్నారు.

# న్యాయ మూర్తి ఆధ్వర్యంలో పోలీసు సమావేశం

భీమవరం నవంబర్ 23 ప్రభాతవార్త :డిసెంబర్ 14న జరగబోయే జాతీయ లోక్ అదాలత్ లో క్రిమినల్ కేసులు ఎక్కువగా రాజీ చేయుటకు కృషి చేయాలని, రాజీ యొక్క ప్రాముఖ్యతను కక్షిదారులకు తెలియజేస్తే స్వచ్ఛందంగా రాజీకి వస్తారని, ఏమైనా ఇబ్బందులు ఉంటే సంబంధిత న్యాయమూర్తి దృష్టికి తీసుకురావచ్చని" భీమవరం 3వ అదనపు జిల్లా న్యాయమూర్తి మరియు మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్ ఎం ఎ . సోమశేఖర్ అన్నారు. జాతీయ లోక్ అదాలత్ లో కేసుల రాజీకి తీసుకోవలసిన చర్యల గురించి శనివారం కోర్టు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పోలీసు సమావేశం లో న్యాయమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జుడీషియల్ మొదటి తరగతి మేజిస్ట్రేట్ జి.సురేష్ బాబు, 2వ అదనపు జుడీషియల్



మొదటి తరగతి మేజిస్ట్రేట్ డి . ధనరాజు, భీమవరం 1వ పట్టణ, 2వ పట్టణ, రూరల్, ఆకివీడు, ఉండి, కాళ్ళ, వీరవాసరం, పాలకోడేరు, భీమవరం ఎక్సైజ్, ఆకివీడు ఎక్సైజ్ పోలీసు స్టేషన్ల సర్కిల్ ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు, పోలీసు కానిస్టేబుళ్ళు పాల్గొన్నారు.

## వృక్ష భౌతిక శాస్త్రంలో కొన్ని అద్భుతమైన ఆవిష్కరణలు చేసిన గొప్ప వ్యక్తి బోస్


భీమవరం నవంబర్ 23 ప్రభాతవార్త :జగదీష్ చంద్రబోసు వృక్ష భౌతిక శాస్త్రంలో కొన్ని అద్భుతమైన ఆవిష్కరణలు చేశారని, తాను రూపొందించిన పరికరం క్రెస్కో గ్రాఫ్ ను ఉపయోగించి వివిధ రకాలైన పరిస్థితుల్లో మొక్కలు ఎలా స్పందిస్తాయో పరిశోధనాత్మకంగా నిరూపించారని చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ ఎన్ కృష్ణంరాజు అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో చైతన్య స్కూల్లో భారతీయ భౌతిక, జీవ, వృక్ష, పురాతత్వ శాస్త్రవేత్త జగదీశ్ చంద్ర బోస్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రిన్సిపాల్ కృష్ణంరాజు మాట్లాడుతూ భారతదేశానికి చెందిన ప్రముఖ శాస్త్రవేత్త బోస్ అని, రేడియో, మైక్రోవేవ్ ఆప్టిక్స్ తో వృక్షశాస్త్రంలో గణనీయమైన ఫలితాల్ని సాధించారని, రేడియో విజ్ఞానంలో పితామహునిగా పేర్కొంటారని అన్నారు. భారతదేశం నుండి 1904 సంవత్సరంలో అమెరికా దేశపు పేటెంట్ హక్కులు



పొందిన మొట్టమొదటి వ్యక్తి జగదీష్ చంద్ర బోస్ అని అన్నారు. అనంతరం విద్యార్థులకు పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో చెరుకువాడ రంగసాయి, ఉపాధ్యాయులు మంగతాయారు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆగిరిపల్లి లో ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు

ఆగిరిపల్లి నవంబర్ 23 ప్రభాతవార్త. :మండల కేంద్రమైన ఆగిరిపల్లి లో ట్రాఫిక్ సమస్యలు అధికమవడంతో స్థానిక ఎస్సై శుభ శేఖర్ చర్యలు చేపట్టారు. స్థానిక ఎస్బిఐ వద్ద నుండి వన్ వేలో వాహనాలు వెళ్లే విధంగా చర్యలు చేపట్టి ఏఎస్సైని ఎస్బిఐ వద్దవిధులు నిర్వహించే విధంగా చర్యలు చేపట్టారు. పోగడచెట్ల మండపం వద్ద కానిస్టేబుల్ లేకపోవడంతో కొన్ని వాహనములు వన్ వే నిబంధనలు పాటించకపోవడంతో ఆ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుంది. ఆ ప్రాంతంలో శోభనాపురం వెళ్లే రోడ్డులో గోతు లు ఉండటం వల్ల , రోడ్డు మార్జిన్ లేకపోవడంతో పాదచారులు, ద్విచక్ర వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయాన్ని అధికారులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



# వసతి గృహాల్లో 6000 మంది విద్యార్థులు

**ఏలూరు, ప్రభాతవార్త :**

జిల్లాలో 59 ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహాలు ఉండగా వాటిలో6వేల 120 మంది విద్యార్దులు వసతి పొందుతున్నారని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ వి. విజయ్ ప్రకాష్ తెలిపారు. కొన్ని వసతి గృహాలలో రూ. 50 లక్షలు ఎంపీ ల్యాడ్స్ తో మరమ్మత్తులు నిర్వహించామన్నారు. వసతి గృహాలలో ఉన్న విద్యార్దులకు దుప్పట్లు బెడ్ షీట్స్ , ట్రంక్ పెట్టెలు,కాస్మోటిక్స్ అందించామన్నారు. గతం లో విద్యార్దులకు వసతి గృహాల లో రెండు జతల యునిఫామ్స్ అందించే వారమని,ప్రస్తుతం ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్దులకు విద్యా కానుక లో బాగం గా రెండు జతల దుస్తులు , పాఠ్య పుస్తకాలు వంటి సౌకర్యా లను



ప్రభుత్వం విద్యార్దులకు అందిస్తున్నామని తెలిపారు.

## డ్రగ్స్ రహిత ఆంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా అవగాహనా కార్యక్రమాలు

పోడూరు, నవంబర్–24, ప్రభాతవార్త: గంజాయి, నాటుసారా మరియు డ్రగ్స్ రహిత ఆంధ్ర ప్రదేశ్ లో లక్ష్యంగా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో పాలకొల్లు ఏ ఎన్ ఎస్ ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గంజాయి, ఇతర మాదకద్రవ్యాల నియంత్రణ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఎక్సైజ్ సీఐ మద్దాల శ్రీనివాస్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన గంజాయి ఇతర మాదకద్రవ్యాలు వలన మానవుల ఆరోగ్యం మరియు మానసిక స్థితిపై కలిగే కలిగే చెడు ప్రభావాలు మరియు సమాజంపై అవి ఎటువంటి దుష్ప్రభావాలు పై ఆయన అవగాహన కల్పించారు. అనంతరం గంజాయి మరియు డ్రగ్స్ రహిత ఆంధ్ర ప్రదేశ్ దిశగా విద్యార్థుల నుండి ప్రతిజ్ఞ తీసుకోవడంతో ముగిసింది. ఈ



కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై జి. రఘు, కానిస్టేబుల్ నాగార్జున, రమేష్, కళాశాల ప్రిన్సిపల్ మరియు కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# అదానీ కుంభకోణంపై చట్టపరమైన ప్రక్రియ

భీమవరం నవంబర్ 23 ప్రభాతవార్త అదానీ గ్రీన్ ఎనర్జీ కుంభకోణంపై చట్టపరమైన ప్రక్రియ జరుగుతుందని కొనసాగుతుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు మాజీ కేంద్రమంత్రి దగ్గుబాటి పురంధేశ్వరి అన్నారు. కేంద్ర సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ పితృవియోగమునకు గురికావడంతో ఆయనను పరామర్శించడానికి భీమవరం వచ్చిన పురంధేశ్వరి బిజెపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ కాలంలో చత్తీస్ గడ్ లో బిజెపి ఇతర పార్టీలు ఇతర రాష్ట్రాల్లో ఆయా ప్రభుత్వాలు. అదానీ కంపెనీలతో ఒప్పందాలు చేసుకున్నాయని,కేంద్ర ప్రభుత్వానికి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రభుత్వాలకు అదానీ గ్రీన్ ఎనర్జీతో




కుంభకోణాలతో ఎటువంటి సంబంధం లేదన్నట్లుగా పరోక్షంగా పురంధేశ్వరి తెలియజేశారు..

## బీజేపీ విజయం పట్ల హర్షం .



అత్తిలి – నవంబర్ 23 ( ప్రభాత వార్త ): మహారాష్ట్రలో బీజేపీ విజయం సాధించటం పట్ల బీజేపీ తణుకు నాయకులు హర్షం వ్యక్తం చేసారు. తణుకు నరేంద్ర సెంటర్ లో విజయోత్సవాలు జరుపుకున్నాడు పట్టణ బీజేపీ అధ్యక్షుడు పెదమల్లు అవినాష్ కాంత్ దాసరి వెంకట స్వామి బాలం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## వరాల వెంకన్నను దర్శించుకున్న భక్తులు



అత్తిలి – నవంబర్23( ప్రభాత వార్త ): అత్తిలి మండలం ఈడూరు గ్రామం లోగల వరాల వేంకటేశ్వరస్వామిని కార్తీక మాసం శనివారం కావటంతో అత్యధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ఆలయ అర్చకుడు వాడపల్లి శేఖరాచార్యులు ఆధ్వర్యంలో సుప్రభాత సేవ , తోమాల సేవ , విశేష అర్చనలు జరిపారు. భక్తులకు దేవాలయ కమిటీ ఆధ్వర్యంలోకోరుకొల్లు కు చెందిన మెండ రాజశేఖర్ సహకారం తో అన్నదానం జరిపారు. అత్తిలి రైల్వే స్టేషన్ రోడ్డులో గల బాలాజీ వేంకటేశ్వరస్వామి వారినికార్తీక మాసం శనివారం కావటంతో పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వాడపల్లి సత్యనారాయణాచార్యులు , వల్లి వెంకటేష్ , సూర్య తేజ ఆధ్వర్యంలో అర్చనలు జరిపారు. స్వామి వారిని విశేషంగా అలంకరించారు.

## ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమం .



అత్తిలి – నవంబర్ 23 ( ప్రభాత వార్త ): అత్తిలి మండలం లో ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని అత్తిలి తహసీల్దార్ దశిక వంశీ పరిశీలించారు. 2025 జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు నిండేవారు తప్పనిసరిగా ఓటర్లు గా నమోదు కావాలని కోరారు. మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో బూత్ స్థాయి అధికారులు రెండు రోజులు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ సందర్భం గా కంచుమర్రు ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేసారు. . విద్యార్థులను భోజనం రుచికరంగా ఉన్నది లేనిది అడిగి తెలుసుకున్నారు. కొత్త గా ఓటర్లు గా చేరే వారినుండి దరఖాస్తులు స్వీకరించారు.

## యన్.డి.ఏ అవినీతిలేని సుపరిపాలన అందించింది..

### మహారాష్ట్రలో ఘనవిజయం సాధిస్తుంది ..




ఇండియా కూటమి మహారాష్ట్రలో విభజించు పాలించు అనే సూత్రాన్ని పాటించినప్పటికి కూడా మహారాష్ట్ర ప్రజలు ఎన్డీఏ కూటమికి పట్టం కట్టారన్నారు. రాహుల్ గాంధీ ప్రత్యేకంగా బీసీ కులగణనను అంశాన్ని ఎన్నికల్లో ప్రధాన భావోద్వేగ అంశం చేసి రాజకీయం చేశారన్నారు .బిజెపి బీసీలకు రాజకీయంగా సామాజికంగా పెద్ద పీట వేసిందన్నారు. అధికారం కోసం విభిన్న భావజాలం గల రాజకీయ పార్టీలు ఇండియా కూటమి కింద ఏర్పడ్డాయన్నారు మోడీని అధికారంలో నుంచి దించడానికే ఆ పార్టీలు ఇండియా కూటమి గా జట్టు కట్టాయ్యాయని పురందేశ్వరి విమర్శించారు. ఇప్పుడు వస్తున్న ఫలితాలను బట్టి జార?ండ్లో బిజెపి వెనుకబడి ఉందని, ఎందుకు,ఏయే కారణాల వల్ల వెనుకబడింది అనే అంశాలను తమ పార్టీ పరిశీలిస్తుందన్నారు

## నేడు తెలగ, కాపు వన సమారాధన

పెనుమంట్ర, నవంబర్–23, ప్రభాతవార్త: మండలంలోని నెగ్గిపూడి (పెనుగొండ) ఐటిఐ కళాశాల మైదానంలో తెలగ, కాపు సంఘం వన సమారాధన మహోత్సవం నిర్వహించనున్నట్లు పంచ గ్రామ తెలగ, కాపు సంఘం శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ వన సమారాధనకు కాపులంతా చేయి చేయి కలిపి ఐక్యతతో హాజరుకావాలని సంఘం తెలిపింది.

## మహారాష్ట్రలో కూటమి విజయంపై హర్షం



చాట్రాయి, నవంబర్ 23, ప్రభాతవార్త : మహారాష్ట్రలో ఓటమి ప్రభుత్వం భారీ మెజార్టీ సాధించడం పై చాట్రాయి మండలం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మహారాష్ట్రలో చత్రపతి శివాజీ మహారాజ్ సైన్యం విజయం సాధించిందని బిజెపి సీనియర్ నాయకులు గడ్డం సంజీవరెడ్డి అన్నారు. దుష్టశక్తులన్నీ కలిసి దుష్ప్రచారం చేసినప్పటికీ ప్రజలు కాషాయానికి పట్టం కట్టారని అన్నారు. మహారాష్ట్ర విజయం మోడీ పరిపాలనపై ప్రజలు విశ్వాసం ఉంచారని చాట్రాయి మండల బిజెపి అధ్యక్షులు ఓబిళ్ళనేని రాజా అన్నారు. ఈ సందర్భంగా చాట్రాయి సెంటర్లో మిఠాయిలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కనమత రెడ్డి ముత్తారెడ్డి, జనసేన నాయకులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# "అంజిబాబు"కు అభినందనలు వెల్లువ

### - జుత్తిగ నాగరాజు నాయకత్వంలో శుభాకాంక్షలు తెలిపిన జన సైనికులు



ఉండి, నవంబరు 23, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ పబ్లిక్ అకౌంట్స్ (పిఎసి) కమిటీ .చైర్మన్ గా నియమితులైన జనసేన పార్టీ భీమవరం నియోజకవర్గ శాసన సభ్యులు పులపర్తి రామాంజనేయులు (అంజిబాబుకు) ఉండి నియోజకవర్గానికి చెందిన జన సైనికులు పెద్దఎత్తున హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఉండి నియోజకవర్గం జనసేన ఇన్చార్జ్ జుత్తిగ నాగరాజు ఆధ్వర్యంలో ఉండి నియోజకవర్గంలో ఉన్న పలువురు జనసేన నాయకులు కార్యకర్తలు జన సైనికులు వీర మహిళలు భారీ ఎత్తున తరలివెళ్ళి అంజిబాబుకు కలుసుకుని శుభాకాంక్షలు చెప్పారు. పులపర్తి రామాంజనేయులు పిఎసి. చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికై తొలి సారిగా నియోజవర్గంలోకి రావడంతో ఉండి నియోజకవర్గ జనసైనికులు మర్యాద పూర్వకంగ కలసి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం ఉండి నియోజకవర్గ ఇన్చార్జి జుత్తిగ నాగరాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం జనసేన



పార్టీ నాయకులకు పదవులు ఇచ్చే విషయంలో నిబద్ధత కలిగి ఉందని పశ్చిమగోదావరి జిల్లాలో ఉన్న జనసేన ఎమ్మెల్యేలు అందరికీ పెద్దపీట వేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి చెందుతుందని ఇదే ఉత్సాహంతో జనసేన పార్టీని మరింత ముందుకు తీసుకెళ్తామని అలాగే కుటమీ ప్రభుత్వం చేసే ప్రతి అభివృద్ధి పని ప్రజల లోకి తీసుకెల్లె విషయంలో ప్రతి జన సైనికులు మరింత కష్టపడ లని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు పీఏసీ చైర్మన్ భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు కి శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉండి నియోజకవర్గ ప్రధాన కేంద్రమైన ఉండి గ్రామ పార్టీ అధ్యక్షుడు ఆరేపల్లి వెంకటేష్. ఎన్ ఆర్ పి జనసేన పార్టీ అధ్యక్షుడు కురిటి అప్పారావు. ఏరు బండి రామాంజనేయులు. గాదం నానాజీ. అల్లాడి బాలాజీ. పిల్ల నరసింహారావు. నంద్యాల శివ. ధరపరెడ్డి కన్నబాబు. మరియు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## విద్యార్థులు విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి -ఇంపాక్ట్ స్పీకర్ బాలాజీ స్వర్ణ

నూజివీడు, నవంబర్23 ప్రభాతవార్త: విద్యార్థులు సమయపాలన పాటించి, విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఇంపెక్ట్ మోటివేషనల్ స్పీకర్ బాలాజీ స్వర్ణ అన్నారు. శనివారం నూజివీడు మండలం గొల్లపల్లి లో అన్నే రామకృష్ణయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంపాక్ట్ పర్సనాలిటీ డెవలప్ మెంట్ పోగ్రాం నిర్వహించడమైనది. ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్ 10వతరగతి విద్యార్థినీ విద్యార్థులకు ఉన్నతమైన ఉజ్వలమైన భవిష్యత్ కోసం కెరీర్ గైడన్స్,పర్సనాలిటీ డెవలప్ మెంట్ గురించి వివరించడంజరిగినది. సమయపాలన యొక్క ప్రాముఖ్యత గూర్చి , 10వ తరగతి అందరూ పాస్ అయ్యే విధంగా కొన్ని విలువైన సూచనలు చేశారు. పరీక్షలు 90 రోజుల మాత్రమే ఉన్నాయని ప్లానింగ్ చాలా ముఖ్యమని తెలిపారు. బుక్ రీడింగ్ చాలా అవసరమని ఈ రోజు నుంచి నిరంతరం కష్టపడాలని, సమయాన్ని వ్యర్ధం చేసుకోవద్దని, ఉన్నసమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థినీ విద్యార్దులకు సూచించారు. లయిన్స్ క్లబ్ ఆఫ్ నూజివీడు గ్రేటర్ వారు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. లయిన్స్ క్లబ్ కో ఆర్డ నేటర్




కోలాహలం రాజు , విద్యార్థినీ విద్యార్థుల స్పందనకు బహుమతులు అందచేశారు. పాఠశాల ఇన్ ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు పి. రవీంద్ర, స్కూల్ మేనేజ్ మెంట్ కమిటీ చైర్మన్ భావిశెట్టి వీరయ్య చేతుల మీదుగా మోటివేషన్ స్పీకర్ బాలాజీ స్వర్ణ ను సన్మానించడంజరిగినది. ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు జల్దు లక్ష్మి, మల్లేశ్వరి, మోహన్ రావు, కృష్ణవేణి, సౌకారవి ,బాలు, విఠల్ బాబు, కోటేశ్వరమ్మ, మనోహరం, సౌజన్య, రాధిక నాన్ టీచింగ్ సిబ్బంది వరలక్ష్మి,శిరీష, నారాయణ పాల్గొన్నారు.

# వ్యక్తిత్వ వికాసపై శిక్షణా తరగతులు

పోడూరు, నవంబర్–23, ప్రభాతవార్త: ఆచంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు కొడమంచిలి, వల్లూరు ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు మానవతా ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాసము పై శిక్షణా తరగతులు శనివారం జరిగాయి. ప్రముఖ సైకాలజిస్ట్, హిఫ్నోథెరఫిస్ట్, వ్యక్తిత్వ వికాస నిపుణులు అక్కింశెట్టి రాంబాబుచే విద్యార్థుల్లో జ్ఞాపకశక్తి, ఏకాగ్రత అభివృద్ధి చెందేందుకు చిట్కాలు, చెడు వ్యసనాలపై అదుపు సాధించి, జీవితం పై సానుకూలత సాధించేందుకు ప్రేరణ సదస్సు నిర్వహించారు.



# నాటుసారా, మాదక ద్రవ్యాలు

### విక్రయిస్తే కఠిన చర్యలు - ఎక్సైజ్ సీఐ మస్తానయ్య

నూజివీడు, నవంబరు 23 ప్రభాతవార్త:నూజివీడు నియోజకవర్గం లో నాటు సారా, మాదకద్రవ్యాలు విక్రయించిన, తయారుచేసిన కఠిన చర్యలు తీసుకుంటామని నూజివీడు ఎక్సైజ్ సీఐ మస్తానయ్య అన్నారు. శనివారం నూజివీడు మండలం సుంకొల్లు గ్రామంలో మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమంను గ్రామములో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాటుసారాయి, గంజాయి వంటి మత్తు పదార్థాలను సేవించడం వలన జరిగే నష్టాల గురించి గ్రామ ప్రజలకు వివరించడం జరిగింది. నూజివీడు ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని ఆగిరిపల్లి, నూజివీడు ముసునూరు ,చాట్రాయి మండలంలో బెల్ట్ షాపులు నిర్వహించే వారి పైన నాటు సారాయి తయారుచేసిన అమ్మిన కలిగి ఉన్న నేరమని, నాటు సారా తయారీకి ఉపయోగించే బెల్లం సప్లై చేసే వ్యాపారుల పైన నాటు సారా తయారీ ఉపయోగించే బెల్లపు ఊట కలిగి ఉన్న భూ



యజమానుల పైన కూడా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎక్సైజ్ సీఐ ఫోన్ నెంబర్ 9949539933 కి సమాచారం తెలియజేసిన వెంటనే చర్యలు తీసుకుంటామని సమాచార0 అందించిన వారి యొక్క వివరములను గోప్యంగా ఉంచుతామని ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ తెలియజేశారు.

# దీపం పథకం అమలుపై తాసిల్దార్ ఆరా

పోడూరు, నవంబర్–24, ప్రభాతవార్త: మండల కేంద్రం పోడూరు గ్రామంలో దీపం–02 లబ్ధిదారులను స్వయంగా కలిసి ఉచిత గ్యాస్ సిలిండర్ పొంది ఉన్నారా! లేదా? ఎకౌంట్లో సబ్సిడీ అమౌంట్ జమ అయినదా లేదా అని తెలుసుకోవడం జరిగిందని స్థానిక తహసిల్దార్ సయ్యద్ మౌలానా పాజిల్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులు తమ ఎకౌంట్లో సొమ్ము జమ అయినట్టుగా తెలిపి ఉచిత గ్యాస్ సిలిండర్ వలన లబ్ధి పొందామని సంతోషం వ్యక్తపరిచినట్లు తెలిపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిటి నాగదేవి, ఆరే రాంబాబు, వీఆర్వోలు పాల్గొన్నారు.

**రైతు సేవా కేంద్రం తనిఖీ:**

మండలంలోని సత్యలక్ష్మి రైస్ మిల్లు, వేడంగి, జిన్నూరు రైతు సేవ కేంద్రం తనిఖీ చేసినట్లు తాసిల్దార్ సయ్యద్ మౌలానా పాజిల్



శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ధాన్యం సేకరణ నిబంధనల ప్రకారం జరుగుచున్నది లేనిది అడిగి తెలుసుకున్నారు. జిన్నూరు గ్రామంలో రైతుల ధాన్యం కళ్లాల వద్దకు వెళ్లి వారితో మాట్లాడి ఆరబెట్టిన ధాన్యమును రైతు సేవా కేంద్రముల ద్వారా ప్రభుత్వమునకు అమ్మి మద్దతు ధర పొందవలసిందిగా కోరారు. ధాన్యం సొమ్మును 48 గంటల లోపునే రైతుల ఖాతాకు జమ కావస్తుందని తెలిపారు.

# విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

### - తణుకు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎస్. మణికంఠ రెడ్డి

**తణుకు డిశంబరు 23, ప్రభాతవార్త:**

బంగారు భవిష్యత్తు గల విద్యార్థులు మత్తుపదార్థాలకు లోను కాకూడదని తణుకు ఎక్సైజ్ సీఐ మణికంఠ రెడ్డి హితవు పలికారు. ఈ మేరకు శనివారం ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో గంజాయి మరియు డ్రగ్స్ రహిత తణుకు లక్ష్యంగా అవగాహనా కార్యక్రమాలు గంజాయి మరియు డ్రగ్స్ రహిత తణుకులో భాగంగా తణుకు పట్టణములో శ్రీ సాయి జూనియర్ కళాశాలలో గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల నియంత్రణ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాలు వలన మానవుల ఆరోగ్యం, మానసిక స్థితిపై కలిగే కలిగే చెడు ప్రభావాలు మరియు సమాజంపై అవి ఎటువంటి దుష్ప్రభావాలు కలిగిస్తున్నాయి, డ్రగ్స్ వ్యసనం ఏ విధంగా అలవడుతుందనే అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే వాటి నుండి బయట పడాలంటే ఏమి చేయాలి, ఏ రకముల చికిత్సలు ఉన్నాయి మరియు డ్రగ్స్ నివారణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు మరియు తీసుకొచ్చిన చట్టాలు తదితర అంశంపై విద్యార్థులకు అవగాహన కలిగించడంతోపాటు వారి యొక్క సందేహాలను నివృత్తి చేశారు. ఈకార్యక్రమం గంజాయి మరియు డ్రగ్స్ రహిత తణుకు దిశగా విద్యార్థుల నుండి ప్రతిజ్ఞ తీసుకోవడంతో ముగిసింది. ఈ



కార్యక్రమంలో తణుకు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ ఆర్. మధుబాబు, హెడ్ కానిస్టేబుల్ కె. శ్రీనివాసు, జి. ఫణి భూషణ్ మరియు శ్రీ సాయి జూనియర్ కళాశాల చైర్మన్ జి .సత్యనారాయణ మరియు ప్రిన్సిపల్ జి. అవినాష్ మరియు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా తణుకు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎస్. మణికంఠ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల దుర్వ్యసనాలకు గురికాకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఇటువంటి అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని మరియు అన్ని విద్యాసంస్థల్లోను ప్రిన్సిపాల్ అధ్యక్షతన సీనియర్ ఫ్యాకల్టీ, మరియు విద్యార్థులు తో కలిపి ఎక్సైజ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్ కమిటీ లను ఏర్పాటు చేస్తున్నామని ఇన్స్పెక్టర్ ఎస్. మణికంఠ రెడ్డి తెలిపారు.

